డ్రగ్స్ నివారణకు పాఠశాల్లో ప్రహరీ క్లబ్‌లు

జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 20 : ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాల విద్యా శాఖ, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాలలో మాదక ద్రవ్యాల నివారణకు ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు డీఈవో వాసంతి తెలిపారు. ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి చదివే విద్యార్థులతో క్లబ్ ఏర్పాటు చేయాలని, ప్రతి తరగతి నుంచి బాలబాలికలు మొత్తం పది మందితో పాటు ఒక ఉపాధ్యాయుడు, గ్రామ పోలీస్ అధికారి, విద్యార్థుల తల్లి లేదా తండ్రి కమిటీ సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. వీరు పాఠశాల విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను తెలుసుకోవడం, క్రమశిక్షణ తప్పుతున్నవారిని గుర్తించి హెచ్ఎంకు తెలియజేయాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ తీసుకున్నట్లు, అమ్మినట్లు గుర్తిస్తే వెంటనే ప్రహరీ క్లబ్ సభ్యులు టోల్ ఫ్రీ నెంబర్ 1908కి ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఎవరితో కలువక ఒంటరిగా ఉండే విద్యార్థులపై నిఘా ఉండాలని డీఈవో సూచించారు. కాగా, హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ స్థానిక సంస్థల సంక్షేమ 128 ఉన్నత పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌లను ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 4000 మంది విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించామని, ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేస్తున్నామని సమ్మిళిత విద్యా సమన్వయకర్త బద్దం సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

23న టీజీ ప్రవేశ పరీక్ష

మడికొండ/న్యూశాయంపేట, ఫిబ్రవరి 20 : గురుకులాల్లో 2025- 26 విద్యా సంవత్సరంలో 5 నుంచి 9వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 23న ప్రవేశ పరీక్ష(వీటీజీ సెట్) నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ దాసరి ఉమామహేశ్వరి తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష ఉంటుందని, హాల్ టికెట్లను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్ష నిర్వహణకు జిల్లాలో 16 సెంటర్లలో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కాగా, హనుమకొండ హంటర్ రోడ్డులోని సీఎస్ఆర్ గార్డెన్స్ ఎదుట ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల(వరంగల్ వెస్ట్)లో వీటీజీ సెట్ నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత తెలిపారు. వివరాలకు 79950 100676 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

హుండీ ఆదాయం రూ.5.41లక్షలు

వేలేరు, ఫిబ్రవరి 20 : మల్లికుదుర్ల గట్టు మల్లికార్జున స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. నగదు రూ.97,553, అర్జిత సేవల ద్వారా రూ.4,44,273 రాగా మొత్తం రూ.5.41 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. అలాగే, మహాశివరాత్రి పురస్కరించుకుని బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్, బ్రోచర్స్ ఆవిష్కరించారు. ఏఎస్సై కిషన్, దేవదాయశాఖ వరంగల్ డివిజన్ పరిశీలకుడు అనిల్ కుమార్, అర్చకులు మహేశ్‌శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★45 చ.గ.ల G+2 ఫర్నీషింగ్‌తో క్లియర్ టైటిల్ గలది. మెయిన్ రోడ్‌కు దగ్గరలో, రెనాల్డ్ స్కూల్ ఎదురుగా, ఎయిర్‌పోర్ట్ రోడ్, శంభునిపేట్, వరంగల్. సెల్: 9391565095/W: +18474431516.

NTW-6554

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఆటో కార్మికులకు బీఆర్ఎస్ అండ

పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, ఫిబ్రవరి 20 : అమలు కాని హామీలు, మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో దగాపడ్డ ఆటో కార్మికులకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ హామీ ఇచ్చారు. గురువారం శ్రీ చైతన్య పొదుపు, పరపతి పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మాటలు విని మొదట మోసపోయింది ఆటో కార్మికులేనన్నారు. ప్రస్తుతం ఆటో కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని, జీవితాలు గడువడం చాలా కష్టంగా ఉందన్నారు. ఆటో డ్రైవర్లకు జరుగుతున్న అన్యాయాన్ని ఎప్పటికప్పుడు ఎండగడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానన్నారు. రాబోవు రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజలు సైతం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. 30 ఏళ్లుగా ఆటో కార్మికుల పక్షాన వారి సమస్యల పరిష్కారానికకి కృషి చేయడంతో పాటు అండగా ఉంటున్నానన్నారు. శ్రీ చక్ర పొదుపు, పరపతి సహాయ సహకార సంఘం ఏర్పాటుతో ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల నుంచి ఆటో డ్రైవర్లకు విముక్తి లభించిందని గుర్తు చేశారు. శ్రీ చైతన్య పొదుపు, పరపతి సంఘం ఏర్పాటు సంతోషకరమన్నారు. సమైక్య రాష్ట్రంలో నిర్వీర్యమైన కల్పలత సూపర్‌మార్కెట్‌ను తెలంగాణ ఏర్పాటు అనంతరం కేసీఆర్ సహకారంతో పునఃరుద్ధరించినట్లు తెలిపారు. ఒకరి కోసం అందరం, అందరి కోసం ఒకరు అనే స్ఫూర్తితో ఐకమత్యంగా ఉండాలని సూచించారు. ఆటోడ్రైవర్ల ఐకమత్యమే సంఘం అభివృద్ధికి తొలి మెట్టు అన్నారు. అసంఘటిత రంగ ఆటో కార్మికులే సంఘటిత శక్తిగా ఎదుగుతున్నారన్నారు. కార్యక్రమంలో ద్విచక్ర పొదుపు సంఘం నిర్వాహకులు రవీందర్‌రెడ్డి, శ్రీ చైతన్య పొదుపు సంఘం అధ్యక్షుడు ఉప్పుల రాజేందర్, ఉపాధ్యక్షుడు బల్స్కూరి రవి, కార్యదర్శి రామచందర్, కోశాధికారి సురేశ్, బచ్చు రవీందర్, గన్నబోయిన గణేశ్, సూర రవి, సుదర్శన్, రోకుల రవి, బచ్చు అనిల్, సంతోష్ ,శరత్, నాగరాజు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్ భాస్కర్

వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ కిషన్

చోరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం

మడికొండ, ఫిబ్రవరి 20 : దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం చేసుకున్నారు. మడికొండ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ వివరాలు వెల్లడించారు. అయోధ్యాపురం రైల్వే గేటు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా కడిపికొండకు చెందిన బానోత్ ఉదయ్, బిర్ర ప్రణీత్ అనుమానాస్పదంగా సంచరిస్తుండడంతో అదుపులో తీసుకున్నారు. వారిని తనిఖీ చేయగా బంగారు ఆభరణాలు లభించాయి. దీంతో విచారించగా కడిపికొండలోని రాజీవ్‌గృహకల్పలో ఈ నెల 12న కోట శ్రీనివాస్ ఇంట్లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వీరి నుండి సుమారు రూ.17లక్షలు విలువ చేసే 240 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.8,700 నగదు స్వాధీనం చేసుకున్నారు. కాగా, దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కాజీపేట ఏసీపీ తిరుమల్, మడికొండ, కాజీపేట, ధర్మసాగర్, కమలాపూర్ ఇన్‌స్పెక్టర్లు పుల్యాల కిషన్, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్, హరికృష్ణ, వంగర ఎస్సై దివ్య, మడికొండ ఎస్సై రాజ్ కుమార్, హెచ్‌సీలు రాంచందర్, రామనాథం, కానిస్టేబుళ్లు రాకేశ్, నాగరాజును సెంట్రల్ జోన్ డీసీపీ పైక్ సలీమా అభినందించారు.

ఇసుక తరలిస్తున్న నలుగురి అరెస్ట్ చూపుతున్న సీఐ సంతోశ్

ఇసుక తరలిస్తున్న నలుగురి అరెస్ట్

ఆత్మకూరు, ఫిబ్రవరి 20 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు సీఐ సంతోశ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గురువారం సాయంత్రం జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆత్మకూరు నుంచి ములుగు రోడ్డు వైపు వెళుతున్న ఇసుక లారీని పట్టుకున్నట్లు తెలిపారు. పరకాల చలివాగు నుంచి అక్రమంగా 28 టన్నుల ఇసుకను గీసుకొండకు తరలిస్తున్నారని, లారీ యజమాని నడిపల్లి శ్రీనివాసరావు కారులో ఎస్కార్ట్‌గా వెనుక వచ్చారని తెలిపారు. ఈ మేరకు కారు డ్రైవర్ పోలవేణి రమేశ్, లారీ ఓనర్ నడిపెల్లి శ్రీనివాస్‌రావు, లింగారావు, లారీ డ్రైవర్ వేల్పుల సంతోషాన్ని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. పై నలుగురిపై దొంగతనం కేసు నమోదు చేసి, రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

పులుకుర్తిలో ఇసుక ట్రాక్టర్ సీజ్

దామెర, ఫిబ్రవరి 20 : మండలంలోని పులుకుర్తి క్రాస్ రోడ్డు వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం సీజ్ చేసినట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు. భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామానికి చెందిన కుక్కల రవి అక్రమంగా ఇసుకను వరంగల్ నగరానికి తరలిస్తున్నాడు. ఈ క్రమంలో పులుకుర్తి క్రాస్ వద్ద ఇసుకలోడ్‌తో ఉన్న ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని, అనుమతి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడంతో సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం,(ఇన్‌సెట్‌లో) స్తంభం అడుగున విరిగిన దృశ్యం

డేంజర్.. యమ డేంజర్

రోడ్డుపై ఒరిగిపోతున్న విద్యుత్ స్తంభం

భయాందోళనలో స్థానికులు, వాహనదారులు

న్యూశాయంపేట, ఫిబ్రవరి 20 : హంటర్‌రోడ్డులోని జూపార్కు ఎదరుగా విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఒకవైపునకు ఒరిగి కూలడానికి సిద్ధంగా ఉంది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఈ ఒరిగిన స్తంభం ఎప్పుడు విరిగి పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో స్థానికులు, వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, ఒరిగిపోతున్న స్తంభాన్ని సరిచేయాలని కోరుతున్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి నైపుణ్య శిక్షణ కేంద్రం

కలెక్టర్ పీ ప్రావీణ్య

దామెర, ఫిబ్రవరి 20 : మహిళల ఆర్థికాభివృద్ధి కోసం నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ పీ ప్రావీణ్య తెలిపారు. గురువారం దామెర మండలం ల్యాదెళ్ల శివారులోని ఎస్సారెస్పీకి చెందిన పాత భవనాల సముదాయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులతో కలెక్టర్ సమావేశమై మాట్లాడారు. నైపుణ్య శిక్షణ కేంద్రం కోసం పాత భవనాల్లో తగిన వసతులు కల్పిస్తామని తెలిపారు. మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వారిని ప్రోత్సహించేందుకు స్వయం సహాయక సంఘాలకు కావాల్సిన శిక్షణ, వనరులను సమకూర్చనున్నట్లు తెలిపారు. వీ-హబ్, పరిశ్రమలు, ఐటీ శాఖలతో ఒప్పందం చేసుకుని ఈ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జనపనారాతో సంచుల తయారీ, కుట్టుమిషన్, కంప్యూటర్, ఎంబ్రాయిడరీ, బ్రాండింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కుట్లు, అల్లికలు, మగ్గం, రెడీమేడ్ దుస్తుల తయారీ తదితర రంగాల్లో మహిళలకు శిక్షణ అందించేందుకు ఈ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో మేన శ్రీను, పరిశ్రమల శాఖ జీఎం నవీన్‌కుమార్, పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, మండల ప్రత్యేక అధికారి బాలరాజు, ఎంపీడీవో గజ్జల విమల, ఏపీఎం జాన్సీ, ఎస్సై కొంక అశోక్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలి

హనుమకొండ : జిల్లాలో ఉపాధి హామీ పథకంలో నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు జిల్లాలో చేపట్టిన పనులు, వాటి పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళికా ప్రకారం నిర్దేశిత పనులను పూర్తిచేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. ఉపాధి హామీలో వ్యవసాయ అనుబంధ పనులకు సంబంధించిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చి నాటికి లక్ష్యాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. డీఆర్డీవో మేన శ్రీను మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పని దినాల సంఖ్య నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు 2.54లక్షలుగా ఉందని, మిగతా నిర్దేశిత లక్ష్యాన్ని మార్చినాటికి పూర్తిచేయాలని అన్నారు. సమావేశంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డీఈ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

దామెర : మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

కాజీపేటలో దొంగకు దేహశుద్ధి

కాజీపేట, ఫిబ్రవరి 20 : కాజీపేటలోని ఓ చర్చిలో దొంగతనానికి వచ్చిన వ్యక్తిని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి, పోలీసులకు అప్పగించిన ఘటన గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బాపూజీనగర్‌లోని ఫినేట్ బాప్టిస్ట్ చర్చికి వాచ్‌మన్ ఎప్పటిలాగే బుధవారం తాళం వేశాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత చర్చి ఆవరణలో కుక్కలు అరవడంతో బయటికి వచ్చాడు. అప్పటికే గుర్తు తెలియని వ్యక్తి చర్చిలోనికి వెళ్లి దొంగతనానికి ప్రయత్నిస్తున్నట్లు గమనించాడు. వెంటనే స్థానికుల సాయంతో దొంగను పట్టుకుని దేహశుద్ధి చేశారు. పోలీసులకు సమాచారం అందించి, వారికి దొంగను అప్పగించారు.

రేషన్ బియ్యం, నూకలు పట్టివేత

హసన్‌పర్తి, ఫిబ్రవరి 20 : మండలంలోని వంగపహాడ్ గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన 16 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 23 క్వింటాళ్ల నూకలను హసన్‌పర్తి పోలీసులు గురువారం పట్టుకున్నారు. సీఐ చేరాలు కథనం ప్రకారం.. వంగపహాడ్‌కు చెందిన ముల్కలపెల్లి రాజు, తెట్టె రవి, తెట్టె నాగరాజు, ముల్కపెల్లి సుజాత రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిని నూకలుగా చేసి ఎక్కువ ధరకు కోళ్లఫామ్‌లకు విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న హసన్‌పర్తి పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యం, నూకలను పట్టుకుని, ఒక ఆటో సీజ్ చేసి, నలుగురిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు అధికారి డాక్టర్ మంజుల

లింగనిర్ధారణ నిరోధక చట్టం అమలు చేయాలి

దామెర, ఫిబ్రవరి 20 : లింగనిర్ధారణ నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ప్రాజెక్టు అధికారి, మెటర్నల్ హెల్త్‌కేర్ అండ్ న్యూట్రీషన్ డాక్టర్ మంజుల అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ సెంటర్ ఆవరణలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం దామెర, ఆత్మకూరు మండలాల ఆశ కార్యకర్తలకు లింగాధరిత హింస, నివారణ, మహిళా చట్టాలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంజుల మాట్లాడుతూ మహిళలు, బాలికలు లింగవివక్షకు గురవుతున్నారని, ప్రతి ఆశ కార్యకర్త గ్రామాల్లో గర్భిణులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో సఖీ కేంద్రాల ద్వారా మహిళలకు అన్నివిధాలుగా రక్షణ కల్పిస్తూ మహిళా సాధికారతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, న్యాయవాది రవి, సఖీ కేస్ వర్కర్ భారతి, భరోసా సెంటర్ ప్రతినిధి నవ్య, కవిరాజ్, ఇందిర, శ్రీలత, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ఉద్యమకారుల పోస్టుకార్డులు

సీఎంకు పోస్టుకార్డులు పంపుతున్న ఉద్యమకారులు

శాయంపేట, ఫిబ్రవరి 20 : తెలంగాణ ఉద్యమకారులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రికి గురువారం పోస్టుకార్డులు పంపి నిరసన తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు 250 గజాల స్థలం, ఇల్లు, ప్రతి నెలా రూ.25వేల గౌరవ వేతనం, సంక్షేమ బోర్డును వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో టీయూఎఫ్ జిల్లా కోకన్వీనర్ పొడిశెట్టి, మండల అధ్యక్షుడు రవీందర్, గౌరవ అధ్యక్షుడు బలిజ నరసింహరాములు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెబోయిన సారయ్య, గిద్దమారి సురేశ్, యూత్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల శివ, ఎండీ రఫీ, ఎండీ రాజ్‌మహ్మద్, నరహరిశెట్టి రామకృష్ణ, గజ్జి శంకర్, కోశాధికారి కానుగుల నాగరాజు, రమేశ్, బాసాని సాంబమూర్తి డేవిడ్ రాజ్, నమితబాజి అశోక్, అడప ప్రభాకర్, చిందం ప్రభాకర్, మహేందర్, తుమ్మ ప్రభాకర్ పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ మండలికి కొత్త భవనం

- 'కుడా' ఆఫీస్ పక్కన నిర్మాణం
- త్వరలోనే ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 20 : తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) వరంగల్ ప్రాంతీయ కార్యాలయం కొత్త భవనంలోకి మారనుంది. ప్రస్తుతం హనుమకొండ బాలసముద్రంలో ఉన్న పీసీబీని హనుమకొండలోని 'కుడా' ఆఫీస్ పక్కన నూతనంగా నిర్మించిన భవనంలోకి మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కొత్తగా నిర్మించిన జీ+2 భవనంలోకి తరలించనున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోకి రీజినల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం నూతన భవనం పనులు చకచకా పూర్తిచేస్తున్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(టీజీపీసీబీ) హైదరాబాద్(జోన్) జోనల్ పరిశోధనశాల సైతం నూతన భవనంలోకి మార్చనున్నారు. గాలి నాణ్యత, నీటి నాణ్యత, మట్టి నాణ్యత, బయోడైవర్సిటీని పరిశీలించే ల్యాబరేటరీ పరికరాలను కొత్త భవనంలోకి మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరిశ్రమలు, చెరువులు, మైనింగ్, హాస్పిటల్స్, ఇతర ప్రాజెక్టులను నెలకొల్పే క్రమంలో తీసుకోవాల్సిన అనుమతులను కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పరిశీలించి అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలకు సంబంధించిన జోనల్ ల్యాబరేటరీ సైతం ఇక్కడే ఉంది. సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ ఆధ్వర్యంలో ఆయా జిల్లాలో కలెక్ట్ చేసిన శాంపిల్స్‌ను ల్యాబ్‌కు తీసుకువచ్చి పరిశీలిస్తారు. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన నూతన భవనంలోకి అందరికీ అందుబాటులో ఉండేలా త్వరలోనే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రానున్నది.



కుడా ఆఫీస్ పక్కన నూతనంగా నిర్మించిన భవనం,(ఇన్‌సెట్‌లో) ప్రస్తుతం బాలసముద్రంలో ఉన్న పీసీబీ రీజినల్ ఆఫీస్, ల్యాబ్

విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్‌ఫ్రీ నెంబర్

హనుమకొండ సర్కిల్ ఎస్ఈ కే వెంకటరమణ

హనుమకొండ, ఫిబ్రవరి 20 : విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలని హనుమకొండ సర్కిల్ ఎస్ఈ కే వెంకటరమణ తెలిపారు. ఈ నెంబర్ వినియోగదారులకు 24/7 అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు విస్తృతంగా ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు. సాంకేతికత జోడించి సత్వరం ఫిర్యాదులను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ కార్యాలయంలో 1912కు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో ఈ నెల 5న విద్యుత్ డిమాండ్ 5.41 మిలియన్ యూనిట్లు నమోదైందని, వచ్చే మూడు నెలల్లో కూడా గణనీయంగా డిమాండ్ పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. కొత్తగా 48 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి, 31 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచినట్లు తెలిపారు. 33/11 కేవీ సబ్ స్టేషన్లలో కొత్తగా రెండు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొల్పామని, 5 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని వివరించారు. వేసవిలో నిరంతరం విద్యుత్ అందిస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, ఫిబ్రవరి 20 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హనుమకొండ టౌన్ ఆపరేషన్ డీఈ జీ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా శుక్రవారం కేయూసీ సబ్‌స్టేషన్ కుమార్‌పల్లి 11 కేవీ ఫీడర్ పరిధిలోని కమ్మరివాడ, బొక్కలగడ్డ, ఈద్గా ఏరియాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

నాలుగు వాహనాలకు వేలం

సుబేదారి, ఫిబ్రవరి 20 : హనుమకొండ ఎక్సైజ్ స్టేషన్ పోలీసులు వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న నాలుగు వాహనాలకు గురువారం స్టేషన్‌లో వేలం నిర్వహించారు. నాలుగు వాహనాలతో మొత్తం ఒక రూ.1.54లక్షల ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జీ దుర్గాభవానీ తెలిపారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ విజయ్‌కుమార్

ఎయిడ్స్ నియంత్రణపై సిబ్బందికి శిక్షణ

వరంగల్ చౌరస్తా, ఫిబ్రవరి 20 : హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణ అవగాహనతోనే సాధ్యమవుతుందని హనుమకొండ ఇన్‌చార్జి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, సంపూర్ణ సురక్ష కేంద్రం సంయుక్తంగా అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ మదన్మోహన్‌రావు అధ్యక్షతన వరంగల్ ఐఎంఏ హాల్‌లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రతి ఆరోగ్యకార్యకర్త కృషిచేయాలన్నారు. హెచ్ఐవీ పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించాలన్నారు. కార్యక్రమంలో మాల్దీవ్ వైద్యాధికారుల బృందం పాల్గొని శిక్షణ తరగతుల నిర్వహణ విధానాన్ని అభినందించారు. కార్యక్రమంలో టీబీ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ కే లలితాదేవి, డీటీసీవో డాక్టర్ హిమబిందు, డాక్